# వాఙ్మయం, సారస్వతం, సాహిత్యం

ఈనాడు ప్రజల వ్యవహారంలో వాఙ్మయం, సారస్వతం, సాహిత్యం అనే పదాలు సమానార్థకాలుగా వాడబడుతున్నాయి . కానీ సూక్ష్మంగా పరిశీలించినప్పుడు యొక్క వీటి అర్థంలోనూ , ప్రయోజనం లోనూ చాలా తేడా కనిపిస్తుంది.

వీటిలో వాఙ్మయాన్ని పాలతో పోల్చినట్లయితే, పాలను కాచగా ఏర్పడిన పెరుగు వంటిది సారస్వతం.పెరుగును చిలకగా వచ్చిన వెన్నలాంటిది సాహిత్యం. వీటి పరిధిని విస్తృతిని క్రింది విధంగా చూపించవచ్చు.




<u>వాఙ్మయం</u>:

'వాక్ ' అనే శబ్దానికి 'మయట్ 'అనే ప్రత్యయం చేరగా "వాఙ్మయము" అనే శబ్దం ఏర్పడుతుంది. వాఙ్మయం అంటే వాక్కులతో నిండినది అని అర్థం.

ఒక గ్రంథం లో ఉండే విషయాలతోపాటు, వాక్కుల రూపంలో తెలిపే సంభాషణలు, ఉపన్యాసాలు, చారిత్రిక, సాంస్కృతిక విమర్శ వ్యాసాలు, ఉత్తర ,ప్రత్యుత్తరాలు, ఇతర

రచనలన్నీ వాఙ్మయంలోకి చేరుతాయి. అందువలన వాఙ్మయాన్ని ఒక సముద్రం గా భావిస్తారు .

రాజశేఖర పండితులు వాఙ్మయాన్ని రెండు రకాలుగా పేర్కొన్నారు.

**అ.** శాస్త్ర వాఙ్మయం:

సంగీతం ,నాట్యం ,శిల్పం ,చందోలంకార, ఖగోళ, భౌతిక ,వైద్యం వంటి శాస్త్రాలన్నీ శాస్త్రవాఙ్మయంలోకి వస్తాయి. ఇవి పండితులకు మాత్రమే అర్ధమయ్యే రీతిలో ఉంటాయి .శాస్త్ర పరిచయం లేని సామాన్యులకు ఇవి అర్థం కావు.

**ఆ.** కావ్య వాఙ్మయం:

ఇది సర్వజనులకు ఆనందాన్ని, విశ్వ శ్రేయస్సును అందించేవి. ఇవి రమణీయమైన వర్ణనలతో ఉండి, అందరికీ అర్థమై, ఆహ్లాదాన్ని కలిగిస్తాయి.

రామాయణం , భారతం, భాగవతం ,ప్రబంధాలు, జానపదం ,వీరగాథలు మొదలైనవి కావ్య వాఙ్మయంగా చెప్పవచ్చు.

## **2.**సారస్వతం

ఇది వాఙ్మయం కన్నా చిన్నదిగాను, సాహిత్యం కన్నా పెద్దదిగాను ఉంటుంది. లిఖిత రూపంలో ఉండే అన్ని శాస్త్ర

గ్రంథాలు, పంచాంగాలు, శాసనాలు, కావ్యాలు, జీవిత చరిత్రలు, నిఘంటువులు ,వాచకాలు, నవలలు ,కథలు, వ్యాసాలు వంటి రచనలన్నీ సారస్వతంగా చెప్పవచ్చు.

సారస్వతం గురించి తెలుసుకునేటప్పుడు రచనను బట్టి, రచించే విధానాన్ని బట్టి రచనాకార్లను శాస్త్రజ్ఞులుగా, మహాకవులుగా విభజించవచ్చు.

శాస్త్రజ్ఞుడు ఈ లోకంలో ఆవిర్భవించి, నిగూఢంగా, అంతర్లీనంగా ఉన్న విషయాలను సాధించి ,వాటి గురించి రచిస్తాడు . సృష్టికి ప్రతి సృష్టి చేయలేనడు. కానీ కవులు సృష్టికి తమ ఊహలతో ప్రతిసృష్టి చేయగలరు. వాల్మీకి, వ్యాసమహర్షి ,కాళిదాసు ,కబీర్, తులసీదాసు, నన్నయ్య, తిక్కన, ఎర్రన, పోతన, శ్రీనాధుడు, అల్లసాని పెద్దన, వేమన వంటివారు కావ్య సృష్టికర్తలుగా గుర్తించబడ్డారు.

<u>సాహిత్యం:</u>

వాఙ్మయం, సారస్వతాలకన్నా-తక్కువ పరిధి కలిగినది సాహిత్యం. జనులందరికీ ఆనందాన్ని కలిగించి, శ్రేయస్సును అందించే నీతి పూర్వకమైన ఉత్తమ రచనలన్నింటినీ సాహిత్యంగా చెప్పవచ్చు.

ఉదా: భారత రామాయణాది ఇతిహాసాలు, కుమారసంభవం, అభిజ్ఞానశాకుంతలం, మొదలైనవి.

సాహిత్యంలో కీర్తి ,ధనం,లోకజ్ఞత , అమంగళవినాశనం, ఆనందం ,హితోపదేశం లాంటి 6 ప్రయోజనాలు ఉన్నాయి. అలాంటి సాహిత్యం ఉత్తమ సాహిత్యంగా గుర్తింపు పొందింది.

లోకానికి మేలు కలిగించడం కోసం కవులు చేసిన సంపద ఈ వాఙ్మయ, సారస్వత ,సాహిత్యాలు. అర్థం చేసుకునే వారిని బట్టి వాఙ్మయం మహా సముద్రంలాగా, సారస్వతం ఒక నది లాగా, సాహిత్యం ప్రశాంతమైన మానస సరోవరంగానూ వర్ణించబడ్డాయి